క్లుప్తంగా

విద్యుత్ సరఫరా నిలిపివేత

ములకలపల్లి: మండలకేంద్రంతోపాటు జగన్నాథపురం సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు నేడు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ లక్ష్మీనర్సింహారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడో శనివారం నేపథ్యంలో సబ్‌స్టేషన్లలో మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు వినియోగదారులు సహకరించాలని కోరారు.

అన్నపురెడ్డిపల్లి: మండలంలోని పెంట్లం సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మండలంలో శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ సాయి తరుణ్ ఒక ప్రకటనలో తెలిపారు. పెంట్లం సబ్‌స్టేషన్ పరిధిలోని అన్నపురెడ్డిపల్లి, రాజాపురం, మర్రిగూడెం, పెంట్లం, భాస్కరాపురం, బుచ్చన్నగూడెం, కంపగూడెం, గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

వరద నష్టంపై కలెక్టర్‌కు వినతి..



కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయం

అశ్వాపురం: గత నెలలో వచ్చిన వరదలకు మండల పరిధిలోని మొండికుంట గ్రామంలోని నెల్లిపాక సహకార సంఘం కార్యాలయంలోకి నీరు చేరి నష్టం వాటిల్లిందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌కు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన్ని కలిసి సంఘానికి పరిహారం అందించాలని వినతిపత్రం అందించారు. ఎరువులు తడిసి రూ.2,12,500 నష్టం వాటిల్లిందన్నారు నెల్లిపాక పీఏసీఎస్ అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైగా యయాతి రాజు బాధ్యతలు



అశ్వారావుపేటరూరల్: ఇటీవల జరిగిన బదిలీల్లో ఖమ్మం వన్‌టౌన్ ఎస్సైగా పనిచేస్తున్న యయాతి రాజు అశ్వారావుపేట ఎస్సైగా నియమించగా ఈమేరకు శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఆయనను అదనపు ఎస్సై శివరామకృష్ణ, ఏఎస్‌ఐ యాకూబ్ అలీతోపాటు సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

క్రీడా దుస్తులు పంపిణీ

ములకలపల్లి: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని టీఆర్ఎస్ యువజన నాయకులు మెచ్చా రఘు అన్నారు. మండలపరిధిలోని జగన్నాథపురం హైస్కూల్ విద్యార్థులకు మెచ్చా యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం క్రీడాదుస్తులు అందజేశారు. టీఆర్ఎస్ నాయకులు ఇనుగంటి రాము, సురేశ్, యాదగిరి, చెన్నకేశవులు, కర్నాటి రమేశ్, బొంతు నందు, గద్దల శ్రీను, తాటి ప్రవీణ్, కారం వంశీ, వీసారపు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్‌డేను జయప్రదం చేయండి

మణుగూరు టౌన్: ఈనెల 23న జరిగే బ్లాక్‌డే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అఖిల పక్ష కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన అఖిలపక్ష కార్మిక సంఘాల సమావేశంలో వారు మాట్లాడుతూ.. పోరాడి హక్కులు సాధిస్తే కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాయడానికి పూనుకుందన్నారు. మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్, సుధాకర్, ఆర్.భిక్షం, మంగీలాల్, కృష్ణంరాజు, శ్రీలత, జానయ్య, సంజీవరెడ్డి, రాజేందర్ పాల్గొన్నారు

సమయ సూచిక బోర్డులు ఏర్పాటు

కరకగూడెం: మండలకేంద్రంలో ఆర్టీసీ బస్సుల సమయాన్ని తెలిపే సూచిక బోర్డును శుక్రవారం ఏర్పాటు చేశారు. మణుగూరు ఆర్టీసీ డీఎం శ్యామ్ కుమార్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేరు మార్చడం సమంజసం కాదు

అశ్వారావుపేట: హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీ పేరును సురవరం ప్రతాపరెడ్డి యూనివర్శిటీగా పేరు మార్చే నిర్ణయాన్ని విరమించుకోవాలని అశ్వారావుపేట ఆర్యవైశ్య సంఘం శుక్రవారం డిమాండ్ చేసింది. భాషా ప్రయుక్త రాష్ట్రాల సాధనలో ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం తెలుగు జాతికి అవమానం అని మండలాధ్యక్షుడు శీమకుర్తి శ్రీనివాసరావు అన్నారు. ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టాలనుకుంటే ఏదైనా కొత్త నిర్మాణం చేసి దానికి పెట్టుకోవడానికి తాము అభ్యంతరం చెప్పడం లేదన్నారు. శీమకుర్తి తాతా శ్రీను, కొణిజర్ల ఉమామహేశ్వరరావు, జల్లిపల్లి లోక్‌నాథ్ గుప్త, తోకల సత్యనారాయణ ఉన్నారు.

క్రీడల్లో నైపుణ్యం సాధించాలి



దమ్మపేట: మాట్లాడుతున్న ఎమ్మెల్యే జారే



భద్రాచలంటౌన్: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే వెంకట్రావ్

భద్రాచలంటౌన్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో నైపుణ్యం సాధించాలని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రెండు రోజుల పాటు జరిగే మండల స్థాయి పాఠశాల క్రీడలను ఆయన శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు విద్యార్థుల మనసోకానానికి, శరీర ధారుఢ్యానికి ఉపయోగపడుతాయన్నారు. మండల స్థాయి పాఠశాల క్రీడల కన్వీనర్ పద్మజ, మండల క్రీడల ఆర్గనైజింగ్ కార్యదర్శి రమేష్, వెంకటేశ్వర్లు, శరత్, జాన్సన్, లక్ష్మీనారాయణ, జయబాబు , ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

క్రీడాకారులకు గుర్తింపు: ఎమ్మెల్యే జారే

దమ్మపేట: క్రీడాకారులకే ప్రపంచ స్థాయి గుర్తింపు దక్కుతుందని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అభిప్రాయపడ్డారు. మండలంలోని పార్కలగండి ఆశ్రమ పాఠశాలలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడల ముగింపు సందర్భంగా ఆ పాఠశాల ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో హాజరై గెలుపొందిన విద్యార్థుకు బహుమతులు అందజేసి అభినందించారు. ఎంఈఓ కీసర లక్ష్మి, హెచ్ంలు, వ్యాయమ ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చర్ల: మండలంలోని సత్యనారాయణపురంలోని జెడ్పీ హై స్కూల్ క్రీడా ప్రాంగణంలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ పోటీలను సత్యనారాయణపురంలోని సీఆర్‌పీఎఫ్ 81 బెటాలియన్ సెకెండ్ ఇన్ కమాండెంట్ సంతోష్ చౌహాన్ సింగ్, మండల విద్యాశాఖాధికారి సున్నం సమ్మయ్య ప్రారంభించారు. హెచ్ఎం రాజేశ్వరి, ఎంఎస్ఓ పీవీ రమణ, అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటరమణ, క్రీడాపోటీల ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీను, వ్యాయామ ఉపాధ్యాయులు హేమ, పీఈటీలు ఎస్ బాబూరావు, రాజు, రవికుమార్, శంకరమ్మ, కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు టౌన్: మణుగూరులో జెడ్పీ కో ఎడ్యుకేషన్ పాఠశాలలో జరిగిన మండల క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి వీరస్వామి విజేతలకు బహుమతులు అందజేశారు. హెచ్ఎం నాగశ్రీ, స్వర్ణజ్యోతి, పీజీ హెచ్ఎం యశోదతో కలిసి బహుమతులు ప్రదానం చేశారు.



చర్ల: క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న కమాండెంట్ సంతోష్ చౌహాన్ సింగ్



మణుగూరు టౌన్: బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ, హెచ్ఎంలు

పరిశుభ్రతతో అనారోగ్యం దూరం



భద్రాచలంఅర్బన్: అవగాహన కల్పిస్తున్న సంస్థ బాధ్యులు

భద్రాచలంఅర్బన్: పరిశుభ్రతతో అనారోగ్యానికి గురికాకుండా ఉంటారని ఐటీసీ వావ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దుద్దుకూరి రమ్య అన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలపై భద్రాచలం పట్టణంలో శుక్రవారం ఐటీసీ వావ్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రోగ్రాం ఫీల్డ్ కో ఆర్డినేటర్లు సౌజన్య, రాజేశ్వరి, సీఆర్పీ సభ్యులు పాల్గొన్నారు.



మణుగూరు రూరల్: పారిశుద్ధ్య పనులు..

మణుగూరు రూరల్ : మున్సిపాలిటీ పరిధిలోని పైలట్ కాలనీ ప్రాంతంలోని ఎక్సలెంట్ పాఠశాలలో శుక్రవారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఎక్సలెంట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎండి ఖాదర్, చైర్మన్ యూసఫ్ షరీఫ్, ఉపాధ్యాయులు, మున్సిపల్ ఎస్సై, ఎస్‌హెచ్‌జి మెంబర్లు, ఆర్‌పిలు, సిబ్బంది పాల్గొన్నారు.

బీమా పాస్ పుస్తకాల అందజేత

మణుగూరు రూరల్: సివిల్ రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు ఏజీఎం (సివిల్) ధనసరి వెంకటేశ్వర్లు సమక్షంలో శుక్రవారం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వారిచే రూ.30 లక్షల ప్రమాదబీమా పాస్ పుస్తకాలను అందజేశారు. కాంట్రాక్ట్ కార్మికుల ప్రమాదబీమా పుస్తకాలు అందించడంపై ఇఫ్టూ నాయకులు మంగీలాల్ హర్షం వ్యక్తం చేసి అధికారులకు, యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. విల్ సూపర్‌వైజర్లు ఎన్.నవీన్‌కుమార్, వత్సవాయి రవివర్మ, హెచ్‌డీఎఫ్‌సీ అధికారులు నిరంజన్, సింగరేణి శ్రీమారుతి సాయిరాం కన్‌స్ట్రక్షన్స్ సూపర్‌వైజర్ భూమేశ్వర్ గుప్తా, రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు గురుమూర్తి, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, శివరామకృష్ణ, సాంబయ్య, రజబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ మొక్కను బతికించాలి

భద్రాచలంటౌన్: నాటిన ప్రతీ మొక్కను బతికించే విధంగా ప్రతీ ఒక్కరు చర్యలు తీసుకోవాలని గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు ఉమా శంకర్ నాయుడు అన్నారు. చర్ల రోడ్డులో గ్రీన్ భద్రాద్రి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కలు నాటారు. కార్యదర్శి పామరాజు తిరుమలరావు, జాయింట్ సెక్రటరీ పూసం రవికుమారి, మాజీ అధ్యక్షులు బోనాల సూర్యనారాయణ, బెల్లంకొండ రాంబాబు, మహిళా కార్యదర్శి తుమ్మల రాణి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మణుగూరు రూరల్ : మండల పరిధిలోని రామానుజవరం పంచాయతీలోని కొత్త మల్లేపల్లి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం నాయకులు కొత్త మల్లేపల్లి గ్రామాన్ని సందర్శించి నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకోవడంతో పాటు పరిశీలించారు. మాజీ ఉపసర్పంచ్ తడికమళ్ల ప్రభుదాస్, నర్సింహారావు, కృష్ణ, మందారి సతీష్, కృష్ణ, సిద్దు, రాజు, యేషవ్, రాజు, ప్రశాంత్, వెంకన్న, సంపత్‌కుమార్ ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి దీక్షలు

భద్రాచలంటౌన్: సమస్యల పరిష్కారానికి భద్రాచలం పట్టణంలోని ఐటీడీఏ కార్యాలయంలో ఎదురుగా ఉన్న ధర్నా చౌక్‌లో ఈ నెల 30 నుంచి రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు గోండ్వానా సంక్షేమ పరిషత్ ఉభయ రాష్ట్రాల కన్వీనర్ సోంది వీరయ్య తెలిపారు. పట్టణంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఐటీడీఏ అధికారులు చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరించాలని కోరిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అనంతరం పీఓకు వినతి పత్రం అందజేశారు. సత్యనారాయణ, నాగేశ్వరరావు, దేవదానం, నరసింహారావు, జానకిరామ్, సన్యాసి, విజయ, లక్ష్మి, నరసమ్మ పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జారే

అశ్వారావుపేట: స్థానిక మహాత్మా జ్యోతీబా పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ స్కూల్ అండ్ కాలేజీలో ఇన్‌స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులు నిర్వహించారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డైరెక్టర్ దాసరి రంజిత్, సభ్యులు సుధాకర్, ఉప్పు రాము ఉన్నారు.

పరామర్శ

ములకలపల్లి: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థి యశ్వంత్‌ను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం పరామర్శించారు. అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి, గాడి తిరుపతిరెడ్డి, కుంజా రవి, శనగపాటి రవి ఉన్నారు.

రేగా పరామర్శ..

అశ్వాపురం: మండలంలో పలువురు మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు శుక్రవారం పరామర్శించారు. మృతదేహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గురుకుల విద్యార్థుల ప్రతిభ



విజేతలతో ప్రిన్సిపాల్ రేణుకారాణి

అశ్వారావుపేట: అశ్వారావుపేటలో నిర్వహిస్తున్న అండర్- 17 క్రీడా పోటీల్లో అశ్వారావుపేట మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ ఎ.రేణుకారాణి శుక్రవారం తెలిపారు. అండర్ 17 విభాగంలో ఖోఖో, కబడ్డీల్లో ప్రథమ స్థానం, అథ్లెటిక్స్‌లో 100 మీటర్ల రన్నింగ్ ప్రథమ, ద్వితీయ స్థానాలు, అండర్ 14 విభాగంలో ఖోఖో ప్రథమ స్థానం, 100, 400 మీటర్ల రన్నింగ్ ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్, పీఈటీ వసంత్, సిబ్బంది అభినందించారు.

ఇంటిపై పడిన చెట్టు



ధ్వంసమైన ఇంటి రేకులు

కరకగూడెం: రేకుల ఇంటిపై జామాయిల్ చెట్టు పడిన ఘటన మండలంలోని శ్రీరంగాపురంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గోగు ఇంటికి ఆనుకుని పొలంలో ఉన్న జామాయిల్ చెట్లను ఓ గుర్తుతెలియని వ్యక్తి కూలీలను పెట్టి నరికిస్తుండగా చెట్టు ప్రమాదవశాత్తు ఆమె ఇంటిపై పడి ఇలు, మరుగుదొడ్డి ధ్వంసమయ్యాయి. ఈ విషయాన్ని గమనించి వెంటనే కూలీలతో సహా సదరు వ్యక్తి చెట్టును తొలగించకుండానే అక్కడినుండి పరారయ్యాడు. ఈ ప్రమాదంలో ఎవరికి ఏమీ కాలేదు.

గ్రామాల్లో ఫ్రైడే.. డ్రైడే



దుమ్ముగూడెం: జ్వర సర్వే చేస్తున్న సిబ్బంది

దుమ్ముగూడెం: జ్వరం వచ్చిన వెంటనే దగ్గరలోని ప్రభుత్వాస్పత్రిని సంప్రదించాలని డాక్టర్ పుల్లారెడ్డి సూచించారు. శుక్రవారం దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల లక్ష్మీ నగరం గ్రామంలో జరుగుతున్న ఫ్రై డే డ్రైడే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటి పరిసరాలలో నిల్వ నీరు పారబోయడం, ఆయిల్ బాల్స్ వేయడం, తిమోఫాస్ చల్లడం ఇంటింటి ఫీవర్ సర్వేలు చేపట్టారు. లక్ష్మీ నగరం గ్రామంలోని ఏకలవ్య హాస్టల్లో దోమల నివారణ మందు స్ప్రే చేయించారు. హెల్త్ అసిస్టెంట్ గంగాధర్, ఏఎన్ఎమ్స్, ఆశాలు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: మండలంలోని బండారు గుంపు, నారంగుంపు గ్రామాల్లో రెండో విడత దోమల మందు స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వినాయకపురం పీహెచ్‌సీ వైద్యాధికారి రాందాస్ నాయక్, సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వరరావు, డీపీఎంఓ మోహన్, ఎంటీఎస్ విజయ్ రెడ్డి, సత్యనారాయణ, ఏఎన్ఎం నాంచారీ, ఆశ కార్యకర్త పార్వతి పాల్గొన్నారు.

చంద్రుగొండ : మండలంలోని దామరచర్లలో ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. డాక్టర్ ప్రియాంక, ఎంపీడీఓ బయ్యారపు అశోక్ గ్రామంలో తిరిగి ప్రజలను ఆరోగ్య సూత్రాలను అవగాహన కల్పించారు. హెచ్ఈఓ రాంప్రసాద్, హెచ్ఏ రాందాస్, సెక్రటరీ నాగరాజు పాల్గొన్నారు.



అశ్వారావుపేటరూరల్: దోమల మందు పిచికారీ



చంద్రుగొండ : దామరచర్లలో వైద్యశిబిరం..

పనితీరు మార్చుకుని అభివృద్ధి చేయాలి

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే

గుండాల: అధికారులు అలసత్వం వహించకుండా పనితీరు మార్చుకుని మండలాభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆళ్లపల్లి మండలంలో శుక్రవారం పర్యటించిన ఎమ్మెల్యే పలు గ్రామాల్లో సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం మర్కోడు, పాతూరు, రాఘవాపురం, రామానుజగూడెం పంచాయతీలలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారం రోజుల్లో ప్రతీ ఇంటికి తాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల వర్షాలకు తెగిపోయిన చెరువులకు మరమ్మతులు చేపట్టాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, తక్షణమే వీధిలైట్లు అమర్చాలని, కొత్తమీటర్లు దరఖాస్తులు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. మన ఊరు-మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాలలో నత్తనడకన నడుస్తున్న నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శకుంతల, ఎంపీడీఓ శ్రీనివాస్, వైద్యాధికారి రేవంత్, మిషన్ భగీరథ డీఈ పద్మ, నాయకులు రాంనర్సయ్య, ఎస్‌కే.ఖదీర్, కిరణ్, పాయం సత్యనారాయణ, తాళ్లపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ..

అశ్వాపురం: అనారోగ్యంతో మృతి చెందిన మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామానికి టీజేఎస్ దళ ప్రధాన కార్యదర్శి పిప్పళ్ల శ్రీనివాస్ మృతదేహానికి ఎమ్మెల్యే పాయం పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జీపీలకు నిధులు కేటాయించాలి



మాట్లాడుతున్న కనకయ్య

ములకలపల్లి: గ్రామ పంచాయతీలకు తక్షణమే నిధులు మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలపరిధిలోని పూసుగూడెంలో శుక్రవారం జరిగిన పార్టీ శాఖా మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. కొన్ని నెలులుగా నిధులు రాకపోవడంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం పనులు సాగడంలేదని, నిధులలేమితో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయన్నారు. త్వరతగతిన పెండింగ్ నిధులు మంజూరు చేయాలని పేర్కొన్నారు. మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, నాయకులు ఊకంటి రవికుమార్, మాలోతు రావూజా, వెంకటేశ్వర్లు, సామిని, సీతారాములు, లలూ, రంగా, శ్రీదేవి పాల్గొన్నారు.

గుండాల: గ్రామ పంచాయితీలకు నిధులు విడుదల చేయక పోవడంతో అభివృద్ధికి తీవ్ర జాప్యం ఏర్పడుతుందని, తక్షణమే నిధులు విడుదల చేయాలని ప్రజాపంథ మండల కార్యదర్శి కొమరం శాంతయ్య శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నిధులు విడుదల చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, తక్షణమే నిధులు విడుదల చేయాలని లేనిపక్షంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

పోస్టర్ల ఆవిష్కరణ

భద్రాచలంటౌన్: పట్టణంలోని ప్రభుత డిగ్రీ కళాశాలలో పీడీఎస్‌యూ 50 వసంతాల స్వర్ణోత్సవాల పోస్టర్లను శుక్రవారం డివిజన్ కార్యదర్శి మునిగేల శివ ప్రశాంత్ ఆవిష్కరించారు. ఈనెల 30న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే బహిరంగ సభని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంజు, కేసరి సాయి , ప్రవీణ్, బాలు, భవాని, శ్రీహజ, వైష్ణవి, నవ్య, శైలజ పాల్గొన్నారు.

నూతన పీఆర్‌సీని అమలు చేయాలి



సమావేశానికి హాజరైన పీఆర్టీయూ నాయకులు

ములకలపల్లి: నూతన పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేయాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు వి.వెంకటేశ్వర్లు (డీవీ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం ఏర్పాటు చేసిన సంఘ మండల కార్యవర్గ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఏకతాటిపై ఉద్యమించాలన్నారు.

మండలాధ్యక్షుడిగా పూర్ణ..

ఈ సందర్భంగా సంఘం మండల కమిటీని ప్రకటించారు. మండలాధ్యక్షుడిగా పూర్ణ, ప్రధాన కార్యదర్శిగా జీ. సీతారాంలతోపాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, శ్రీనివాస్, ఏడుకొండలు, ఆనందరావు, రామస్వామి, దస్రు, భూక్యా శంకర్, శ్రీదేవి, జయసుధ, స్వరూప పాల్గొన్నారు.

వరద బాధితులకు స్థలాలు ఇవ్వాలి

చర్ల: మండలంలో ఏటా వచ్చే గోదావరి వరదలతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న గ్రామాల వారందరికీ సురక్షిత ప్రాంతాల్లో ఇంటి స్థలాలు ఇవ్వడంతో పాటు ఇళ్ల నిర్మాణాలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం చర్లలోని తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కొండా చరణ్ రెవెన్యూ అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. నాయకులు కొండా కౌశిక్, చెన్నం మోహన్‌రావు, రేగా ఆంద్రెయ్య, పున్నారావు, చిమిడి సుజాత, మొహముదా, తన్నీరు లక్ష్మి, గొర్ల నాగమణి, కుమారి, సుశీల, దేవి, మంగవేణి, సరోజని, నాగమణి, రాణి, విజయ, తిరుపతమ్మ, ఈశ్వరి, శ్రీలత, కమల, రాజేశ్వరి పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యం

ములకలపల్లి: ప్రతీ ఒక్కరూ పోషకాహారాన్ని తీసుకోవాలని ఏసీడీపీఓ సీతారాములు సూచించారు. మండలపరిధిలోని జగన్నాథపురం -2 అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సెక్టార్ పరిధిలోని సామూహిక సీ మంతాలు, అన్నప్రాసన చేశారు. సూపర్‌వైజర్ నాగమణి, పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ

అన్నపురెడ్డిపల్లి: మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఎంపీడీఓ మహాలక్ష్మి శుక్రవారం సందర్శించారు. పోలింగ్‌కేంద్రాలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలను సర్వం సిద్ధం చేయాలన్నారు.

ఆలయ స్టీరింగ్ కమిటీ ఎన్నిక

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం గ్రామంలోని శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ నూతన స్టీరింగ్ కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత స్టీరింగ్ కమిటీ అధ్యక్షుడు యలమంచిలి రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన కమిటీ సమావేశంలో ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా యలమంచి రవి కుమార్, కమిటీ సభ్యులుగా కెల్లా వేణుగోపాల్, దల్లి అప్పల రెడ్డి, కొత్తూరి సీతారామారావు, మొసలిరాంబాబులను ఎన్నుకున్నారు. ఎండి. హలీంఖాన్, కొడాలి లోకేష్ బాబు, గొట్టిముక్కల సీతారామరాజులను ఆహ్వాన కమిటీ సభ్యులుగాఎన్నుకున్నారు. గత స్టీరింగ్ కమిటీ సభ్యులు శిరపు వెంకట రమణా రెడ్డిని సన్మానించారు.


సంక్షేమ బోర్డుతోనే పథకాలు అమలు చేయాలి

అశ్వారావుపేట: భవన నిర్మాణ రంగ కార్మికులకు సంక్షేమ పథకాలను సంక్షేమ బోర్డుతోనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. శుక్రవారం భవన నిర్మాణ కార్మికుల అడ్డాలో ఆయన మాట్లాడుతూ... సంక్షేమ పథకాల అమలును ప్రైవేట్ కంపెనీలకు అప్పగించే టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు సలహా మండలి నియమించాలని ప్రభుత్వం వాడుకున్న రూ.1,350 కోట్లు బోర్డుకు జమ చేయాలన్నారు. వెంకన్నబాబు, కృష్ణ, శ్రీను, చెన్నారావు, లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

ఉపాధ్యాయులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

చంద్రుగొండ : ఉపాధ్యాయులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవి డిమాండ్ చేశారు. మండల నూతన కమిటీ ఎన్నికను పురస్కరించుకుని శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఏ.లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా సక్రు, కార్యదర్శిగా నరేష్, మహిళా కార్యదర్శులుగా సుకన్య, బేబిరాణి, గౌరవాధ్యక్షుడిగా వెంకటేశ్వర్లులను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా మాజీలాధ్యక్షుడు ఆరీఫ్‌హుస్సేన్ వ్యవహరించారు. వెంకటేశ్వర్లు, ఎంపీఎస్ మూర్తి, వీ వెంకటేశ్వర్లు, వాజీద్, బీ చంద్రశేఖర్, బీ స్వామి, సతీష్, బాలాజీ పాల్గొన్నారు.

మిలాద్ ఉన్ నబీ వేడుకలు



శాంతి ర్యాలీ చేస్తున్న ముస్లింలు

మణుగూరు టౌన్: మున్సిపాలిటీలోని శేషగిరినగర్ జామే మసీద్ కమిటీ సభ్యులు, మత పెద్దల ఆధ్వర్యంలో మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం జుమా నమాజ్ ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోయినుద్దీన్, ఇస్మాయిల్, జావీద్, ముస్తఫా, సిరాజ్, నూరుద్దీన్, ఖాసిం, ఫజల్, హుస్సేన్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.